17వ సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం,27 జనవరి 2024

## వృత్తి న్యాయవాది, ప్రవృత్తి వ్యవసాయం

### వ్యవసాయంతోనే అభివృద్ధి - విద్యావేత్త గమిడి మధుబాబు



**నర్సాపురం రూరల్,మేజర్న్యూస్:** టెక్నాలజీ ఎంత అభివృద్ధి అయినా వ్యవసాయం అనేది లేకపోతే దేశ ప్రజలకు ఆహార ఉత్పత్తుల కొరత ఏర్పడుతుందని విద్యావేత్త,న్యాయవాదిగమిడి మధుబాబు అన్నారు. ఉద్యోగాల కోసం, ఉపాధి కోసంగ్రామాలు,వ్యవసాయాన్ని వదిలిపట్టణ ప్రాంతాలకు వలస పోతున్న ఈ తరుణంలో వ్యవసాయమేదేశ అభివృద్ధికి ఆధారమని, 80 శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని మధుబాబు అన్నారు. వృత్తిరీత్యా నర్సాపురంలో న్యాయవాది గా కొనసాగుతూ, వైయస్సార్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నప్పటికీ, వ్యవసాయమే ప్రధాన వృత్తిగా పనిచేస్తున్నారు.11 ఎకరాల సొంత భూమి సాగు చేస్తూ, పదిమందికి పని కల్పిస్తున్నారు. వ్యవసాయం చేయటమంటే మనుషులతో చేయించటం కాకుండా తన పొలంలో కూలీలతో కలిపి పనిచేస్తున్నారు. ఎంబీఏ రీసెర్చ్ స్కాలర్గా, ఎల్.ఎల్.బి (ఎల్ ఎల్ ఎం ) చేసి పొలంలో దిగి పని చేసేవారు ప్రస్తుత రోజుల్లో అరుదుగా ఉంటారు. మధుబాబు మాత్రం అందరితో కలిసి పని చేసుకుంటేనే అభివృద్ధి సాధ్యం అనే రీతిలో ముందుకు సాగుతున్నారు. గురువారం నాట్లు వేస్తున్న సమయంలో సూర్య ప్రతినిధి పలకరించగా వ్యవసాయం లేకపోతే, ఆహార ధాన్యాలు లభించవని వ్యవసాయం అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. తన పొలంలో కృత్రిమ వ్యవసాయం కూడా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న పొలాలన్నీ ఇళ్ల స్థలాల గా రూపాంతరం చెందుతుంటే తన పొలాన్ని మాత్రం అటువంటి వాటికి ఇవ్వకుండా వ్యవసాయ భూమి గానే ఉంచారు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం వైపు వెళ్లకుండా వ్యవసాయమే ప్రధానమని అంటున్న మధుబాబుని పలువురు ప్రశంసిస్తున్నారు.

### దేశాభివృద్ధికి,దేశ శ్రేయస్సు కోసం

# కృషి చేయాలి







## 75వ గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్

ఏలూరు,మేజర్న్యూస్ : భిన్నత్వంలో ఏకత్వం మన దేశం గొప్పదనమని ఆ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ దేశాభివృద్ధి, దేశ శ్రేయస్సు కోసం కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు.ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో శుక్రవారంజాతీయ 75వ గణతంత్ర వేడుకలు జాతీయ సమైఖ్యతను పెంపొందించేలా వైభవంగా జరిగాయి.ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు. వేడుకలలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, జిల్లా జడ్జ్ సి.పురుషోత్తం కుమార్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగాజిల్లాలోఅమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని తెలియజేస్తూ ప్రభుత్వ రైతు సంక్షేమం,విద్యా,వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు.జిల్లా కేంద్రంలో 500 కోట్ల రూపాయలతో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించుకున్నామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ పనులు చేపట్టామన్నారు. నూజివీడులో మామిడి రైతుల సంక్షేమం కోసం 275 కోట్ల రూపాయలతో మామిడి పల్ప్ యూనిట్,ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ను ప్రక్రియ జరుగుతున్నదన్నారు. వై.ఎస్.ఆర్. రైతు భరోసా, పి.ఎం. కిసాన్ పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా98వేలరైతుకుటుంబాలకు197 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని, జిల్లాలో ఇంతవరకు 34 వేల 390 మంది కౌలు రైతులకు పంట సాగు హక్కు పత్రాలను అందించి,134కోట్లరూపాయలరుణాలను అందించామన్నారు. వై.ఎస్.ఆర్. యంత్ర సేవల పథకం కింద 15 కోట్ల రూపాయల రాయితీతో 444 సిహెచ్ సి గ్రూపులకు ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను అందించామన్నారు.437కోట్లరూపాయలతో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, 1841 వ్యవసాయ పంపు సెట్ల విద్యుద్దీకరణకు 59 కోట్ల రూపాయలు రాయితీ అందించామన్నారు. ఆయిల్ పామ్, కోకో సాగులో మన జిల్లా దేశంలోనే ప్రథమస్థానంలో ఉందన్నారు. బిందు, తుంపర సాగుకు ఇప్పటివరకు 3 వేల 544 మంది రైతులకు 26 కోట్ల రూపాయలు అందించామన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 18 లక్షల 30 వేల

- తరువాయి 5లో..

### సంతృప్తి స్థాయిలో

# సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

- ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి
- పెరేడ్ గ్రౌండ్లో గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్, ఎస్పీ







BVRM Photo No-3

**భీమవరం,మేజర్న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పెరేడ్ కమాండర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వు,సివిల్మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హోం గార్డ్స్ దళాలు వందనాన్ని సమర్పించారు.అనంతరం కలెక్టర్ జిల్లా ప్రగతి పై సందేశాన్ని అందించారు. సాంస్కృతిక కార్యక్రమాల, శకటాల ప్రదర్శనను తిలకించి, ఉత్తమసేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు.పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. కార్యక్రమంలో జిల్లాఎస్పీయు.రవి ప్రకాష్, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, సెబ్ అడిషనల్ ఎస్పీ ఎటీవీ రవికుమార్,భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసులు రాజు, నరసాపురం ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఫారెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.యోగేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సందేశమిస్తూ భారతదేశ గణతంత్రం దేశంగా ఆవిర్భవించి 75వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.1950 జనవరి 26న ప్రజాస్వామ్యం గణతంత్ర రాజ్యాంగ ఆవిర్భవించడం వల్లే భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం,లౌకికత్వం,న్యాయాలను పూర్తిస్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా జిల్లాలో సంతృప్తి స్థాయిలోసంక్షేమ,అభివృద్ధికార్యక్రమాలుఅమలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 1.24 లక్షల రైతులకు రూ.75.38 కోట్ల రూపాయలు పెట్టుబడి సాయం అందించడం జరిగిందన్నారు. పశు సంవర్ధక రక్షణకు సంబంధించి జిల్లాలో 379 రైతు భరోసా కేంద్రాలలో

- తరువాయి 5లో..

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్కి అవమానం

**మూడేళ్లుగా ఇదే తీరు**
**అంబేద్కర్ చిత్రపటం లేకుండా గణతంత్ర వేడుకలు**
**గాంధీ చిత్ర పటానికి ప్రాధాన్యత**





**నర్సాపురం,మేజర్న్యూస్:** గణతంత్ర దినోత్సవం అంటే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. రాజ్యాంగ రచనకు కీలక బాధ్యతలు వహించి, డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేయవలసిన అవసరం ఉంది. మహాత్మా గాంధీ స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషిస్తే, అంబేద్కర్ రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించారు. అటువంటి రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో దీనికి విరుద్ధంగా జరుగుతుంది. సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలుగా పనిచేస్తున్న వారు అంబేద్కర్ చిత్రపటం లేకుండా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమం ముగించేస్తున్నారు. ఇండియన్ సర్వీసులు చదివి, రెవెన్యూలో అత్యంత అనుభవం ఉన్న ఉన్నత స్థాయి అధికారులు ఇలా చేస్తుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి అని పలువురు ప్రజా సంఘాలు, దళిత సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. గతంలో సబ్ కలెక్టర్ గా పనిచేసిన విష్ణు చరణ్, గత ఏడాది సూర్య తేజ, ఈ ఏడాది ఆర్డీఓ అచ్యుత అంబరీష్ గాంధీజీ చిత్రపటానికి మాత్రమే పూలమాల వేశారు.ఇదే విషయమై గత ఏడాది పలువురు దళిత సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయినా ఈ ఏడాది అలాగే జరిగింది. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాల పూర్తయినప్పటికీ దేశంలో కుల వ్యవక్షత కొనసాగుతుంది అనేదానికి ఇదే నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు. చట్టాలు చేసి, ప్రజానీకానికి దిశా నిర్దేశం చేసే ఉన్నత స్థాయి అధికారులు ఇలా చేస్తే రాజ్యాంగం రచించిన అంబేద్కర్కి అధికారులు విలువ ఏమిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు. విజయవాడలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి పండుగ వాతావరణంలో ప్రారంభించింది. నరసాపురంలో మాత్రంప్రతి ఏటా ఇదే తీరు కొనసాగుతుంది. ఇప్పటికైనా ఈ కార్యాలయంలో జరుగుతున్న తీరుపై రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు దళిత సంఘాల నాయకులు కోరుతున్నారు.

## చిన్నం ఎన్నికల కార్యాలయం ప్రారంభం



**నూజివీడు, మేజర్ న్యూస్ :**త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికలలో నూజివీడు నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య శుక్రవారం ప్రారంభించారు. స్థానిక రాజీవ్ సర్కిల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయాన్ని చిన్నం రామకోటయ్య ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నం రామకోటయ్య మద్దతుదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాబోయేది తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం

### మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి మోసపూరిత అవినీతి ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గం పెనుమంట్ర మండలం బట్లమగుటూరు గ్రామంలో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసి తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రజలను ద్వేషించి మాట్లాడారు. వైసీపీ నాయకుల్లో సైతం నిరాశ నిస్పృహలు హేయ్య భావం ప్రతి ఒక్కరిలోనూ కనిపిస్తుంది అన్నారు. జగన్ రెడ్డి దుర్మార్గపు పక్షపాత ధోరణి అవినీతి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని అరాచక ప్రభుత్వమన్నారు. ఏం చేసేందుకు జగన్ రెడ్డి విశాఖలో బహిరంగ సభ పెట్టనున్నారని జరగబోయేది ప్రజా ఉద్యమంలో మిమ్మల్ని ఇంటికి పంపించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ చెల్లెలు షర్మిలారెడ్డి మాట్లాడే మాటలు చంద్రబాబు స్క్రిప్ట్ మాట్లాడుతుందని చెబుతున్నారు. చంద్రబాబు పేరు చెబితే వైసిపి వాళ్ల ప్యాంట్లు తడిసిపోతున్నాయని అన్నారు చెల్లెలు పైనే వ్యక్తిగత దూషణకు నీలాపా నిందలు వేసేందుకు మంత్రులు సకల శాఖ మంత్రి రామకృష్ణారెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు పాత్రికేయులతో మాట్లాడలేని సమయం కేటాయించలేని ముఖ్యమంత్రి రెడ్డి ప్రశ్నిస్తే తట్టుకోలేని దుర్మార్గుడని ఎవరో ఇచ్చిన స్క్రిప్టును తప్ప మీడియా ముందు మాట్లాడలేని ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అన్నారు.తన తండ్రి హయాంలో ఫీజు రీయంబర్స్మెంట్ 400 కోట్లు నుండి ప్రారంభించి 3000 కోట్లు పెంచి పంపిణీ చేస్తుంటే డిలే ఆఫ్ పేమెంట్ చేస్తుంటే తల్లి విజయమ్మ చేత ఏలూరులో ధర్నా చేయించిన నువ్వు కళాశాలలకు ఫీజు రీయంబర్స్మెంట్ ఎంత బాకీ పడ్డావో చెప్పాలని డిమాండ్ చేశారు. అమ్మవడిని తల్లి దీవెనని తల్లి ఖాతాలో జమ చేసి కళాశాలలకు బాకీలు చూపించిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. బట్లమగుటూరులో మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కటికతల రామస్వామి గ్రామ అభివృద్ధికి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణం భార్య శ్యామలాదేవి పేరిట ఆసుపత్రి నిర్మాణం ఆలయాల నిర్మాణం చేపట్టారని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ కొనియాడారు ఆయన స్ఫూర్తి మన అందరికీ ఆదర్శం అని టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన స్ఫూర్తి చిహ్నంగా స్మృతి వనాన్ని నిర్మాణం చేసి అభివృద్ధి పరిచేందుకు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి తెలుగు యువత మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలమూరు రాజేష్ గ్రామ టిడిపి అధ్యక్షుడు జంగం చిట్టిబాబు గంటా శ్రీనివాస్, మాజీ ఏ ఏం సి డైరెక్టర్ గోసాల సుజాత, క్లస్టర్ ఇంచార్జ్ కడలి ఏడుకొండలు, గ్రామ టిడిపి అధ్యక్షుడు గంటా శ్రీనివాస రావు( వాసు) మండల బీసీ సెల్ అధ్యక్షులు నరాల శెట్టి వెంకటేష్ యార్రా రాధేయ గోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ చింతపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి - జనసేన పొత్తు చిత్తు కావాల్సిందే!

**అధర్మ చంద్రబాబు ధర్మం ఎలా పాటిస్తాడు...?**
**షర్మిలమ్మకు రాజకీయ పరిణతి లేదు**
**-డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ**




**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** తెలుగుదేశం-జనసేన పార్టీల పొత్తు ఎప్పటికైనా చిత్తు కావాల్సిందేనని తాము ముందు నుంచి చెబుతూనే ఉన్నామని, నేడు అదే నిజమవుతుందని ఇంకెన్ని జరుగుతాయో చివరి వరకు చూడవలసిందేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అధర్మానికి, అన్యాయానికి కేరాఫ్ అడ్రస్ అయిన చంద్రబాబుతో పొత్తు పెట్టుకుని నేడు ధర్మం పాటించలేదని పవన్ కళ్యాణ్ చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశంతో జనసేన పొత్తు పెట్టుకోవడం అపవిత్ర కలయిక అని, పెళ్లి ఒకరితో కాపురం మరొకరితో అన్నట్లుగా ఉందని ముందే చెప్పడం జరిగిందన్నారు. అయినా పవన్ కళ్యాణ్ అధర్మాన్ని ఆశ్రయించాడని పేర్కొన్నారు. అధర్మాన్ని ఆశ్రయించి ధర్మం పాటించలేదని గగ్గోలు పెట్టడం పవన్ అవివేకానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలు అన్ని నెరవేర్చి పేద ప్రజల పక్షాన ధర్మాన్ని కాపాడుతూ పనిచేస్తున్నారు కాబట్టే భగవంతుడు ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డికి ఉన్నాయన్నారు. తెలుగుదేశం-జనసేన పార్టీలకు కనీసం ఓటు అడిగే అర్హత లేదన్నారు. జగన్ సమర్థత తోనే సుస్థిర పాలన సాధ్యమన్నారు. జగన్ అజాతశత్రువు అని ఈ సందర్భంగా మంత్రి కొట్టు పేర్కొన్నారు.చంద్రబాబు ఉచ్చులో షర్మిల.. షర్మిలమ్మకు రాజకీయంగా పరిణతి లేదని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అన్నారు. ఆమె చంద్రబాబు ఉచ్చులో పడటం చాలా విచారకరమన్నారు. ఎంతో ఉన్నతమైన కుటుంబం నుంచి వచ్చి కుటుంబం గౌరవాన్ని, తన గౌరవాన్ని కాపాడుకోవాల్సిన షర్మిలమ్మ గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించడం దారుణమని ఖండించారు. తెలంగాణలో పార్టీ పెట్టి నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచారని విమర్శించారు. చంద్రబాబు చదరంగంలో ఒక పావుల షర్మిల పరిస్థితి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ లో చేరడం, ఆ పార్టీ కోసం పని చేయడం రాష్ట్రానికి తీరని ద్రోహం చేయడమే అన్నారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వాన్ని, జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం మానుకోవాలని లేకపోతే షర్మిల క్షమించరాని నేరం చేసినట్లు అవుతుందని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తెలియజేశారు.

## టి.నరసాపురం మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జెవి సుబ్బారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడీఓ మంగా కుమారి, పోలీసు స్టేషన్లో ఎస్ఐ బి సురేంద్ర కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి జె.కల్పనా రాణి, పంచాయతీ కార్యాలయాల్లో కార్యద ర్శులు, అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.ఎస్.బి శంకర రావు, ప్రాథమిక, ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యా యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ జె.వి సుబ్బారావు మాట్లాడుతూ దేశ పౌరులందారికీ సమ న్యాయం కల్పించే విధంగా భారత రాజ్యాంగం రూపొందిం చబడిందని ఆయన తెలిపారు. పౌరు లు రాజ్యాంగంలోని చట్టాలను గౌరవిస్తూ స్వాతంత్ర్య ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోదుగు సునంద, ఎంపిటిసి నార్లపాటి వెంకటేశ్వరరావు, విద్యాశాఖాధికారిణి ఎస్ కళ్యాణి, పి.ఆర్.ఎ.ఇ సంపత్ కుమారి, పంచాయతీల విస్తరణ అధికారి రాంప్రసాద్ విజన్ ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధితునికి చాగంటి ఆర్థిక సహకారం



**నరసాపురం, మేజర్ న్యూస్ :**స్థానిక అరుంధతీ పేటకు (29వ వార్డు) వసంతాడ బుజ్జిబాబు ఇటీవల కాలం లో బ్రైన్ స్ట్రోక్ వచ్చి నడవలేని పరిస్థి తులలోఉన్నారు. విషయంతెలుసు కున్న జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగ ంటి మురళీ కృష్ణ శుక్రవారం బాధితున్ని, కుటుంబ సభ్యులను ఇం టికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రూ 10,వేలు ఆర్థిక సహకారం చేశారు. ఆయన వెంట పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు సత్కారం



**నరసాపురం, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగాపురపాలక సంఘ కార్యాలయము ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు అందించి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కమిషనర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ ఆధ్వర్యంలోసత్కారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నామని, రాజ్యాంగ నిర్మాణానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరి కొంతమందితో కమిటీ ఏర్పడి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించినట్లు తెలిపారు. అనంతరం జాతీయ పతాకాన్ని కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ లు కొత్తపల్లి నాని, కామననాగిని, కౌన్సిలర్లు ఏడిద కోట సత్యనారాయణ షేక్ బుల్ మస్తాన్ సోమరాజు దుర్గ భవాని, మల్లాడి శేషవేణి 6వ వార్డు కౌన్సిలర్ పతివాడ పద్మ, కస్తూరి ఇందిరా దేవి, కేసరి గంగరాజు,వంగ శ్రీకాంత్ కన్నా,జిల్లెల్ల దిలీప్ కుమార్,విజయ శ్యామల,కావలి రామ సీతా నాని,సిర్ర కాంతమ్మ మున్సిపల్ సిబంది.సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
శనివారం
27 జనవరి 2024

## ఎన్ఎస్ఎస్‌పిఓ యాకోబును అభినందించిన లక్నో వీసి



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** వైయన్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్ ఎస్ యాకోబును లక్నో యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కే పద్మరాజు అభినందించారు. ఈనెల 14 నుండి 20 వరకు హైదరాబాదులోని మర్రి లక్ష్మణ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో జాతీయ సమైక్యత శిబిరం జరిగింది. 12 రాష్ట్రాలకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ నుండి పాల్గొన్న ప్రతినిధులకు యాకోబు నాయకత్వం వహించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రత్యేకతను చాటిచెబుతూ కార్యక్రమం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా లక్నో వీసి యాకోబును ప్రశంసించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక వై యన్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ చనమిల్లి సత్యనారాయణ రావు, పాలకవర్గ సభ్యులు పోలిశెట్టి రఘురామారావు, ప్రిన్సిపల్ సిహెచ్ కనకారావు,వైస్ ప్రిన్సిపాల్ వెంకటరత్నం , డీన్ గంధం శ్రీ రామకృష్ణ తదితరులు అభినందించారు.

## దేశ సేవను అలవర్చుకోవాలి



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ దేశ సేవను అలవర్చుకోవాలని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బొరగం శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతదేశానికి పూర్తి స్వాతంత్రం రావడానికి ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు వారి యొక్క ప్రాణాలను అర్పించి సాధించుకున్న దేశ సేవను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశ ప్రభుత్వం తప్పనిసరిగా అధికారులకు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, బలుసు నాగేశ్వరరావు, పారేపల్లి రామారావు, మొగపర్తి సోంబాబు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలూరులో కదంతొక్కిన రైతులు, కార్మికులు

**ఏలూరు,మేజర్ న్యూస్ :**గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం), కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఏలూరులో రైతులు, కార్మికులు కదంతొక్కారు. కేంద్ర మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రాక్టర్లు, బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతాంగాన్ని రక్షించాలి. దేశాన్ని కాపాడాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ నుండి ప్రారంభమైన ట్రాక్టర్ల ర్యాలీ జూట్ మిల్లు ఫ్లై ఓవర్ మీదుగా ఫైర్ స్టేషన్ సెంటర్ గుండా జిల్లా పరిషత్ కార్యాలయం వరకు జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.సోమశేఖర్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ధర్ముల సురేష్, బి.కే.ఎం.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.రవి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు, రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా కార్యదర్శి ఎస్.కె.భాషా తదితరులు



మాట్లాడారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం లిఖితపూర్వకంగా రైతాంగానికి ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్, ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం కృష్ణ చైతన్య, పుప్పాల కన్నబాబు, ఏ అప్పలరాజు,బి.శ్రీనివాసరావు, టి.బాబు, యు.రే వామ శంకర్, సిఐటియు నాయకులు వి.సాయిబాబా, బి.జగన్నాథం, పి.కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సై చంటిబాబుని సన్మానించిన పోలీస్ సిబ్బంది



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల నిబంధనల మేరకు ఇప్పటివరకు ఆగిరిపల్లి ఎస్సైగా పనిచేసిన నంబూరు చంటిబాబును శుక్రవారం స్థానిక స్టేషన్ పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది తనకు అంకిత భావంతో, నిబద్ధతతో నాకు సహకరించారని, వారందరికీ అభినందనలు తెలిపారు. ఎన్నికల నిబంధన మేరకు ఇక్కడి నుండి బదిలీపై ఎన్టీఆర్ జిల్లాకు వెళ్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ లు ఈ శ్రీనివాసరావు, టీ నాయక్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయోక ఫార్మాసిటికల్స్, రెడ్ క్రాస్‌చే వైద్య శిబిరం




**ఏలూరు,మేజర్ న్యూస్:**అయోక ఫార్మాసిటికల్స్ ముంబై ఏలూరు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కలపర్రు ఎంపీపీ స్కూల్ లోని, హనుమాన్ జంక్షన్ ద్వారకా రియల్ ఎస్టేట్లోని మెగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జ్యుడీషియల్ మెంబర్,ఎన్సీఎల్టీ ముంబై బెంచ్ వేములపల్లి కిషోర్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థతో కలిసి అయోక ఫార్మాసిటికల్స్ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బి.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య శిబిరాల నిర్వహణకు కమిటీ సభ్యులతో పాటు,అయోక ఫార్మా సిటికల్స్, ముంబై ఎం.డి ప్రహ్లాద్ సతి మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసుధ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ సిఎండి రామా కోటేశ్వరరావు, అయోక ఫార్మా సిటికల్స్, ముంబై ఎం.డి ప్రహ్లాద్ సతి, డాక్టర్ వరప్రసాదరావు, కలపర్రు గ్రామ సర్పంచ్ వట్రపు విష్ణు తులసి కోటిరెడ్డి, గుత్తా శ్రీను, అసిస్టెంట్ డ్రగ్ ఇన్స్పెక్టర్ సి డిఎస్‌సి ఓ బి.వెంకటేశ్వర్లు, ఆరో వ్యాక్సిన్ అసిస్టెంట్ మేనేజర్ బి.రామ్ లాల్, రెడ్ క్రాస్ కార్యదర్శి కేబి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## శలా నాగకోటయ్య మృతికి నివాళులు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వీవర్స్ కోపరేటివ్ సొసైటీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు సకల కళాకారుల సంఘం జిల్లా నాయకులు శలా నాగకోటి వీరయ్య మరణానికి ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కడుపు -కన్నయ్య ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. నాగ కోటి వీరయ్య మరణం చేనేత కార్మిక వర్గానికి కళాకారులకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. వీరయ్య కుటుంబ సభ్యులకు చేనేత కార్మిక సంఘం తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 'చిన్నం'కు పెరుగుతున్న మద్దతు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :**నూజివీడు మండలం మోర్సపూడి గ్రామానికి చెందిన యువ మహిళ నాయకురాలు వల్లూరు కేజీయ వచ్చే ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య కు మద్దతు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జీవరాజు కుమార్తె కేజీయ. శుక్రవారం నాడు కేజీయ గృహానికి చిన్నం రామకోటయ్య వెళ్లి శాలువా కప్పి ఆహ్వానించారు. చిన్నం రామకోటయ్య విజయానికి కృషి చేస్తానని కేజీయ తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో గణతంత్ర వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ జి సుందర్ సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జీలుగుమిల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ చిర్రి జగదాంబ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు దేశ స్వాతంత్రం సాధించిన మహనీయుల చరిత్రను వివరించారు. జెండా ఆవిష్కరణ అనంతరం మిఠాయిలు మంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోర్స పోచమ్మ, జడ్పిటిసి మల్లం వసంతరావు, ఎంఈఓ శ్రీనివాస్, అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ తలారి సతీష్ ,మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ బూరుగు ప్రేమ్ కుమార్ ,జీలుగుమిల్లి పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లు కొప్పుల సత్యనారాయణ ,బొంతు రవితేజ, గ్రామ పెద్దలు బొంతు వెంకటేశ్వరరావు ,బొంతు భద్రం, దేవా లక్ష్మణ్, సిద్దేశి వెంకటేశ్వరరావు ,కే వెంకట్ వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 31న ఛలో విజయవాడ విజయవంతం చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 31వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మద్యంపై యుద్ధం చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో చలో విజయవాడ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొండేటి బేబి మాట్లాడుతూ 2019 ఎన్నికలలో జగన్ తాము అధికారంలోకి వస్తే మద్యాన్ని నిషేదిస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన తరువాత మహిళలను మోసగించారని విమర్శించారు. మహిళా సమాఖ్య ఏలూరు ఏరియా కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మి ఇందిర మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ పేరుతో షాపులను తగ్గించినట్లే తగ్గించి ప్రభుత్వం తన సొంత తయారీ బ్రాండ్లతో నాసిరకం మద్యం తయారు చేస్తూ మందుబాబ ఆరోగ్యాలను పాడు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని, జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి లక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి,దేశ శ్రేయస్సు కోసం కృషి చేయాలి

4పేజి తరువాయి



పశువులకు నట్టల నివారణ మందులు, 34 లక్షల పశువులకు రోగనిరోధకటీకాలువేయడం జరిగిందన్నా రు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో రోజులు 18 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామ న్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 263 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 227 కోట్ల రూపాయలతో రోడ్డు పనులు చేపట్టగా 72 కోట్ల రూపాయలతో 33 పనులు పూర్తి అయ్యాయన్నారు .గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు,వై.ఎస్.ఆర్.ఆరోగ్య కేంద్రాలకు 1064 భవనాలను 334 కోట్ల రోపాయలతో నిర్మిస్తున్నామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 456 కోట్ల రూపాయలతో 1784 పనులు చేపట్టామని,4లక్షల7వేల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు. జిల్లాలోని 708 గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటించామన్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ద్వారా 81 వేల 166 మంది నిరుపేదలకు ఇళ్ల స్థల పట్టాలు అందించామని 1299 ఎకరాల భూమిని సేకరించి 556 కోట్ల రూపాయలను భూసేకరణ ఖర్చు చేయడం జరిగిందన్నారు. 98 వేల 874 గృహాలను నిరుపేదలకు 1780 కోట్ల రూపాయల ప్రాజెక్ట్ విలువతో మంజూరు చేశామని, వీలో 29 వేళా గృహాలు పూర్తి అయ్యాయని, మిగిలిన గృహాలు వివిధ నిర్మాణ దశలలో ఉన్నాయన్నారు. వై.ఎస్.ఆర్.ఆరోగ్యశ్రీపథకం ద్వారా పరిమితిని 5 లక్షల నుండి 25 లక్షల రూపాయలకు పెంచమని, జిల్లాలో 6 లక్షల 34 వేలమందికి ఆరోగ్యశ్రీ కార్డులు అందించి ఉచితంగావైద్య సేవలందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటివద్దకు ఆరోగ్య సేవలు అందింస్తున్నామన్నారు. జనవరి,1వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామ న్నారు. అమ్మఒడి పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్షా 73వేలమంది తల్లుల ఖాతాలో 259 కోట్ల రూపాయలు జమ చేశామని,878పాఠశాలల్లో 130 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుండి 37 కోట్ల రూపాయలతో 735 పనులను మంజూరు చేశామన్నారు. చెబుదాం-స్పందన కారక్రమంలో ఇంతవరకు 44 వేళ 946 ఫిర్యాదులు నమోదు కాగా,వాటిలో 43 వేళా 970 ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. ప్రతిభఉన్నక్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు గ్రామ/వార్డ్ సచివాలయం, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో క్రీడా పోటీలు నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సూర్యతేజ, మొబైల్ కోర్ట్ జడ్జ్ పర్వీజ్,ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ భాస్కర్, ఎస్.ఈ.బి., జాయింట్ డైరెక్టర్,అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఆర్డీఓ ఎన్ ఎస్.కె. ఖాజావలి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎస్. సూర్యనారాయణ రాజు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఏ.నాగేశ్వరరావు, ఈడా చైర్మన్ బొద్దని శ్రీనివాస్, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆద్యంతం వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఆర్ టి సి పిఆర్ ఓ నరసింహం వ్యాఖ్యానం అందరినీ ఆకట్టుకుంది.

# సంతృప్తి స్థాయిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

4పేజి తరువాయి

176పశు వైద్య సహాయకులను నియమించి గ్రామాల్లోని సుమారు 11 లక్షల 92 వేల పశువులకు పశుసంవర్ధక శాఖ ద్వారా చికిత్స నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వారా జిల్లాలో అమూల్ డైరీ ద్వారా 31 గ్రామాల్లో రోజుకి సుమారు 7,100లీటర్ల పాలసేకరణచేయడం జరుగుతుం దన్నారు. మత్స్య శాఖ జిల్లాలో అత్యంత ప్రధానమైన ఆర్థిక వనరుగా ఉన్న మత్స్య రంగం అభివృద్ధికి, సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. విద్యారంగంలో అనేక విద్యా సంస్కరణలు జరిగాయని అన్నారుఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :దేశ భక్తిని,జాతీయ భావాన్ని రగిల్చేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డాగ్ షో ప్రత్యేక ఆకర్షణగా ఉండి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను అందుకుంది. భారతి విద్యా భవన్ పాఠశాల పాలకొల్లు, బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తణుకు, తిరుమల విద్యా సంస్థ భీమవరం, ఆదిత్య విద్యా సంస్థ భీమవరం, ఏపీ ఆర్ఎస్ డబ్ల్యూఎస్ ఎల్బీచర్ల పాఠశాల నర్సాపురం, పిఎస్ఎం బాలికల ఉన్నత పాఠశాల భీమవరం, ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ ఉన్నత పాఠశాల భీమవరం నుండి విద్యార్థులు తమ దేశభక్తిని చాటుతూ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల తణుకు విద్యార్థులు ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఝాన్సీ లక్ష్మీబాయి మున్సిపల్ బాలికలఉన్నతపాఠశాల ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఆదిత్య పాఠశాలభీమవరం బహుమతిని తీసుకున్నారు.

**శకటాల ప్రదర్శన** :పలు శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబించేలా ప్రదర్శించిన శకటాల ప్రదర్శన ఆకర్షినీయంగా ఉన్నాయి. డిఆర్‌డిఏ





ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రదర్శిస్తూ శకటం ప్రదర్శన జరిగింది.

**ప్రత్యేక స్టాల్స్ ప్రదర్శన** :జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, అగ్నిమాపక శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహిళాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, జిల్లా షెడ్యూల్ కులాలు వెనుకబడిన తరగతుల సేవా సంస్థ, వైద్య ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ, లీడ్ బ్యాంక్ సంస్థ, ప్రథమ చికిత్స కేంద్రం మొత్తం 12 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ప్రజలను భాగ ఆకట్టుకున్నాయి. ఈ స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ తిలకించి ఆయా శాఖల అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం తమ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు,కృతజ్ఞతలు తెలిపారు. 75వ గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో జిల్లా, రాష్ట్ర, దేశ ప్రగతికి ప్రజలందరం పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## కల్పవృక్ష ఆశ్రమ వృద్ధులకు అన్న సమారాధన



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొయ్యలగూడెం గ్రామ శివారు జంగారెడ్డిగూడెం రోడ్డులోని గల రోటరీ కల్పవృక్ష వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మొడియం సూర్యచంద్రరావు అన్న సమారాధన నిర్వహించారు. వృద్ధులకు తానే స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేసే ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు వృద్ధులకు భోజన వసతి కల్పించడం తనకు సంతృప్తి కలగజేసింది అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నానని, పోలవరం నియోజకవర్గ శాసనసభ సీటుకు ప్రయత్నాలు చేయడం జరుగుతుందని అధినేత నారా చంద్రబాబు నాయుడు ను, లోకేష్ ను కలవడం జరిగిందని, అధిష్టానం అవకాశం ఇస్తే శాసనసభ్యులుగా ఎన్నికై నియోజకవర్గ ప్రజలకు మంచి పరిపాలన అందజేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆశ్రమం వృద్ధులు ఆయనకు దీవెనలను తెలిపారు. ఆయన చేస్తున్న పలు సేవలను పలువురు నెమరు వేసుకుంటూ సూర్యచంద్రరావును అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పలువురికి ఉత్తమ సేవా అవార్డులు**

**పోలవరం, మేజర్‌న్యూస్ :** పోలవరం మండలంలో 75 గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలుచోట్ల జాతీయ పతాకా విష్కరణ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలవరం మండలంలో తహ సిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ , ఎంపీడీవో కార్యాలయం, మండలంలో అన్ని సచి వాల యాలు వద్ద జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన పతాకవిష్కరణ కార్యక్రమంలో తాసిల్దార్ బి సుమతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ పతాకం జాతీయ గీతం జాతీయ ఐక్యత పట్ల గౌరవభావం దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఉత్తమ సేవలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న పోలవరం మండలం గృహ నిర్మాణ శాఖ ఏఈ రమణారావు, కొత్త పట్టిసీమ సర్పంచ్ మైగాపుల విజయ దుర్గ, వి ఆర్ ఎ షేక్ వజీర్ సాహెబ్ లను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో మండల వైసీపీ కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ, సర్పంచ్ పోదుం పుష్ప, మాజీ ఉపసర్పంచ్ మంగినకొండ, ఉప సర్పంచ్ కోరసిక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి వై కొండల్రావు అక్క బత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు







ఏలూరు,మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దేశభక్తిని ప్రభోదించే రీతిలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుగా ఏలూరులోని అక్షర పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన "యుగయుగాల చరిత మనది.'అంటూ దేశ సమైక్యత పై ప్రదర్శించిన కార్యక్రమం ఆకట్టుకుంది. సెయింట్ థెరెసా బాలికల హైస్కూల్ కు చెందిన 200 మంది విద్యార్థినీలతో 'చంద్రునిపై జెండా ఎగరాలి'అనే దేశభక్తి గీతంతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అలరించింది. కొయ్యలగూడెం మండలం పరింపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన " హే వతన్ ... మేరీ వతన్ " అంటూ ప్రదర్శించిన ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది. భీమడోలు మండలం అన్నేవారిగూడెం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన " ఒకటే జననం... ఒకటే మరణం ఆకట్టుకుంది. కుక్కునూరు, వేలేరుపాడు లలోని కె.జి.బి.వి., పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంప్రదాయ " గిరిజన నృత్యం 'అలరించింది. గోపన్నపాలెం లోని వ్యాయమ కళాశాల విద్యార్థులు " జయహెూ" అంటూ ప్రదర్శించిన విన్యాసాలు అబ్బుర పరిచాయి. వీటిలో గోపన్నపాలెం వ్యాయమ కళాశాల వారు ప్రదర్శించిన కార్యక్రమానికి మొదటి బహుమతి గా 15 వేల రూపాయలు, సెయింట్ థెరెసా విద్యార్థినులు ప్రదర్శనకు రెండవ బహుమతిగా 10 వేల రూపాయలు, కుక్కునూరు, వేలేరుపాడు కె.జి.బి.వి., పాఠశాల విద్యార్థినులు ప్రదర్శనకు మూడవ బహుమతి 5 వేల రూపాయలు, అక్షర పాఠశాల విద్యార్థుల ప్రదర్శనకు కన్సోలేషన్ బహుమతి లభించాయి. బృందాలకు మెమొంటోలను కలెక్టర్, ఎస్పీలు అందించారు.

## ఆకట్టుకున్న ప్రభుత్వశాఖల స్టాల్స్

**- ఉన్నతి ద్వారా 930 మంది సభ్యులకు రూ.4.96 కోట్లు**
**- స్త్రీనిధి కింద 22,300 మంది సభ్యులకు రూ.154.82కోట్లు రుణాలు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అందరిని ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా జడ్జి సి.పురుషోత్తమ కుమార్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, ఈడ చైర్మన్ బొద్దని శ్రీనివాస్,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రైనీ ఉప కలెక్టర్ టి.శ్రీపూజ, డిఆర్ఓ యం.వెంకటేశ్వర్లు,ఏలూరు ఆర్డీఓ ఎన్ ఎస్‌కెఖాజావలి, సందర్శిం చారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, జిల్లా గ్రామీణాభి వృద్ధిశాఖ,రెవెన్యూ (సర్వే),మహిళా శిశు సంక్షేమ శాఖ, బి.సి. కార్పోరేషన్, జిల్లా విద్యాశాఖ, మెప్మా,మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, ఆర్ డబ్ల్యు ఎస్ జల జీవన్ మిషన్,వైద్య ఆరోగ్య శాఖ, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డి.ఆర్.డి.ఎ అధ్వర్యంలో స్త్రీనిధి కింద 22,300 మంది సభ్యులకు చెందిన రూ. 154.82 కోట్ల రుణాలు అందజేశారు. ఉన్నతి కింద 930 మంది సభ్యులకు చెందిన రూ.4.96కోట్లు చెక్కులను పంపిణీ చేశారు. కాగా ఉద్యానశాఖ,పశుసంవర్ధక శాఖ,డిఆర్‌డిఎస్థాల్స్‌ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందాయి.

సూర్య
పశ్చిమ గోదావరి
శనివారం
27 జనవరి 2024

## ఆడుదాం ఆంధ్రాలో వైయస్ పాలెంకు నియోజకవర్గస్థాయి బహుమతులు



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలంలోని య ర్రం శెట్టి పాలెం పంచాయతీకి చెందిన విద్యార్థులకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి బహుమతులు లభించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారంరాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులర్పించారు. ఆడదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి ప్రథమ,ద్వితీయ స్థాయి వాలీబాల్,కోకో క్రీడాకారులకు షీల్డ్ లను సర్పంచ్ నాగముత్య మాంబ అందజేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ రెండు టీములు బాలికలు కావటం అది మా గ్రామపంచాయతీ నుండి నియోజకవర్గస్థాయి గెలవడం అభినందనీయమని ఇదే స్ఫూర్తితో ఇంకా ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు,ఎంపీటీసీ ఆకన శ్రీదేవి, తెలగంశాట్టీ శ్రీదేవి, వాసు,పెట్టా రామారావు, సచివాలయం కార్యదర్శి కంచర్ల రఘురాం సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లోకిల్స్ ఆధ్వర్యంలో ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామీణ యువతీ,యువకుల శిక్షణా కేంద్రంలో ఫ్లోకిల్స్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే బోర్డు మెంబర్ వంటిపల్లి వెంకటేశ్వరరావు, రామ్ సాయి( ఎన్ఆర్ఐ) జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్ని, దేశ నాయకులు చేసిన త్యాగాలు వివరించడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఫ్లోకిల్స్ చైర్మన్ కోటగిరి శ్రీకాంత్, ఎండి కే భాను ప్రకాష్, సెంట్రల్ హెడ్ శ్రీలత, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచంలో అతి పెద్ద గణతంత్ర రాజ్యం భారత దేశం

**75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాక్టర్ కె.రామచంద్ర రాజు**



**పెనుగొండ, మేజర్ న్యూస్:**స్థానిక ఎస్‌వికెపి డాక్టర్ కె.ఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ ,సభాధ్యక్షులు డాక్టర్ వై వి అప్పారావు తెలియజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని వాటన్నిటినీ అధిగమించి పాశ్చాత్య దేశాలతో పారిశ్రామికంగా, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిందని వ్యాఖ్యానించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం యాజమాన్యం ఎంతో కృషి చేసిందని వివరించారు. అనంతరం కళాశాల అధ్యక్షులు పితాని సూర్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థులంతా కష్టపడి చదివి కళాశాలకు తల్లిదండ్రులకు సమాజానికి దేశానికి సేవ చేయాలని అధ్యాపకులంతా విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కళాశాల అభివృద్ధికై అహర్నిశలు పనిచేయాలని కోరారు.

అనంతరం సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద గణతంత్ర రాజ్యం భారతదేశం అని,ఒక దేశం ఆర్థికంగానూ సామాజికంగానూ సాంకేతికంగానూ అభివృద్ధి చెందినప్పుడే ఆ దేశం పురోగతి బాగుంటుందని అలాంటి దేశ పౌరులను అధ్యాపకులంతా తయారు చేయాలని సూచించారు. కళాశాల అభివృద్ధిలో భాగంగా ఉన్న అధ్యాపక అధ్యాప కేతర బృందాన్నిఅభినందించారు. అనంతరం కళాశాల జనరల్ బాడీ సభ్యులు,గవర్నమెంట్ బాడీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు ఆయా సమయాలలో జాతీయ,రాష్ట్రీయ కార్యక్రమాలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్సిసి విద్యార్థులు పేరెండ్తో అలరించారు .ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొని సేవలందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనసేన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జనసేన సమన్వయం కర్త బి.వి.రావు సారథ్యం**



**కైకలూరు, మేజర్‌న్యూస్ :** కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సమన్వయకర్త సిఎ బీవీ రావు ఆధవర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా బీవీ రావు మట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించి నిజమైన రాజ్యాంగ ఫలాలను ప్రజలు పరిపూర్ణంగా అందుకోవాలంటే జనసేన తెలుగు దేశం కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల జనసేన పార్టీ గౌరవ అధ్యక్షులు పోకల దేవేంద్ర గోపాల కృష్ణ , నియోజకవర్గ జనసేన నాయకులు మండవల్లి మండల జనసేన గౌరవాధ్యక్షులు కోట విప్లవర ప్రసాద్ , కైకలూరు నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘ వ్యవస్థాపక కార్యవర్గ సభ్యులు నాగనబోయిన విజయకుమార్ , మరియు జనసేన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



**భీమవరం,మేజర్ న్యూస్ :** శుక్రవారం జిల్లా కలెక్టరేటు మైదానంలో 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి,జిల్లా యస్ పి యు.రవి ప్రకాష్ , జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి చేతులు మీదుగా ఉద్యోగ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందులకు గాను జిల్లా సమాచార శాఖ ఉద్యోగులు ఫోటోగ్రాఫర్ పి.యోగ రత్నాకర్. ఆఫీసు సబార్డినేటు జె రాజేష్ బాబులు ప్రశంశా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ టీ.నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## తాహసిల్దార్ కె శ్రీనివాస్‌కు రిపబ్లిక్ డే పురస్కారం



**ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ :** రిపబ్లిక్ డే సందర్భంగా ఇచ్చు ఉత్తమ సేవ పురస్కారాన్ని ముదినేపల్లి మండల తాహసిల్దార్ కె శ్రీనివాస్ కు లభించింది. ఏలూరు పేరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల నుండి తహసిల్దార్ కె శ్రీనివాస్ అవార్డును , ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ పొట్లూరి శివకుమార్ , సిబ్బంది నీలం రాజశేఖర్ రెడ్డిమరియన్న,విఆర్వోలు , వీఆర్ఏలు అభినందించారు.

## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంస్థల వద్ద 75వ జాతీయ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సొసైటీ బంకు ఆవరణలో చైర్పర్సన్ గుర్రాల లక్ష్మణ్ జెండాను ఆవిష్కరించారు.అలాగే ద్వారకా తిరుమల శాఖా గ్రంథాలయం నందు గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత భారతరత్న Dr.B.R. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవిష్కరణ చేసిఘనంగా నివాళ్ళు అర్పించి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.కాపు సత్రం నందు పిల్లలకు పుస్తకాలు,పండ్లను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మనం రిపబ్లిక్ దినోత్సవం జరుపుకోవలసిన ఆవశ్యకత,సర్వసత్తాక,సామ్య వాద,లౌకిక, ప్రజాస్వామ్యం, గణతంత్ర దేశముగా రూపొందిన విధానం భారత రాజ్యాంగం రూపొందించడములో భారత రత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కృషి,రాజ్యాంగం మనకు కల్పించిన, ప్రాథమిక హక్కులు,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతృత్వం, సర్వజనీన ఓటు హక్కు,విధులు, ఆదేశాసూత్రాలు,అధికారాలు,మొదలగు వాటి గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమములో వివిధ శాఖల అధికారులు, స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, గ్రంథాలయాధికారిని గుర్రం బంగారు పాప,బట్టు మణి, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ రమేష్‌కు ప్రతిష్టాకరమైన డిజిపి అవార్డు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేసి కోవిడ్ టైములో తన వంతు ప్రజలకు సేవలందించిన రమేష్ బదిలీపై దెందులూరు హెడ్ కానిస్టేబుల్ గా చేస్తున్న బసవ రమేష్ కు పోలీస్ శాఖలో ప్రతిష్టాకరమైన డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు లభించింది భీమడోలు సీరియల్ మర్డర్స్ కేసుల్లో అందించిన సేవలకు ఉన్నతాధికారుల సిఫారసు మేరకు హెడ్ కానిస్టేబుల్ బసవ రమేష్‌కు ఈ అవార్డు లభించడం పట్ల ద్వారకాతిరుమల గ్రామ ప్రజలు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఎస్పీమేరీప్రశాంతి ఈ అవార్డును రమేష్‌కు అందజేశారు.

## చిన తాడేపల్లి శ్రీ చైతన్యలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పూజ్య బాపూజీ, రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్‌ను స్మరించుకున్న సిబ్బంది**





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** 75వ గణతంత్ర వేడుకలు చిన తాడేపల్లి శ్రీ చైతన్య లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ, డా.అంబేద్కర్ చిత్ర పఠానికి పూలమాల వకరణ చేసి నివాళులు అర్పించారు. వ్యాయమ ఉపాధ్యాయులు మాధవ్ పర్యవేక్షణలో చిన్నారులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ప్రధానోపాధ్యాయులు మరియు ఇన్చార్జిలను జండా వందనానికి ఆహ్వానించగా త్రివర్ణ పతాకాన్ని ఎగరేసి వందన సమర్పణ చేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారత రాజ్యాంగం అన్నారు. గణతంత్ర స్ఫూర్తిని కొనసాగిస్తూ దేశాభివృద్ధికి కృషి చెయ్యాలని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.గణతంత్ర స్ఫూర్తిని కొనసాగించాలని పలువురు ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు విజయకుమార్ జండావందనం,ఆవిష్కరణ తదితర అంశాలను గణతంత్ర దినోత్సవ వేడుకల వివరాలను చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగార్జున, సిబ్యాచ్ ఇంచార్జ్ సత్యనారాయణ ప్రైమరీ ఇన్చార్జి శ్రీలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి స్వరూప మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల నాట్య ప్రదర్శన, గీతాలాపన, పాఠశాల విద్యార్థులచే వేయబడిన 18 రకాల పిరమిడ్లు చూపరులను ఆకర్షించాయి.

# జిల్లా కోర్టులో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**– జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్యం పొందినప్పటినుండి మనం మనప్రయామం గురించి ఆలోచిస్తున్నపుడు, మనగొప్పదేశం 3 స్థంభాలలో ఒకటిగా న్యాయవ్యవస్థపాత్రను గుర్తించడం చాలా అవసరమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తకుమార్ తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కోర్టులో జిల్లాప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమకుమార్ మహాత్మాగాంధీ,డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తకుమార్ మాట్లాడుతూ సుసంపన్నమైన సంస్కృతికి, సహనానికి, శ్రేయస్సుకు పేరుగాంచిన ఏలూరు జిల్లా న్యాయవ్యవస్థకు సహకరిస్తూ న్యాయవ్యవస్థలో నేను భాగమైనందుకు గర్విస్తున్నానని అన్నారు.1926 లోపశ్చిమగోదావరి కోర్టుస్థాపన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని అన్నారు.తాడేపల్లిగూడెంలో ఇటీవల జిల్లా,సెక్షన్స్ కోర్టును చేర్చడంతోపాటు 48 కోర్టులకు విస్తరించామని తెలిపారు.31 డిశంబరు 2023కి జిల్లా పెండింగ్‌లు 65 వేల 538గా ఉన్నాయని అన్నారు. గత సంవత్సరంలో 30 వేల 338 కేసులు ఇన్ స్టిట్యూషన్‌లను 28 వేల 352 డిస్పోజల్ లను చేశామని తెలిపారు.అప్ లోడ్ చేయని తీర్పులను 38 వేల నుండి 671కి తగ్గించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో మొదటి అధనపు జిల్లా జడ్జి జి. రామ్ గోపాల్, జిల్లాకోర్టు న్యాయమూర్తులు ఆంధ్రప్రదేశ్ బార్ అసోషియేషన్ సభ్యులు బి.వి. కృష్ణారెడ్డి, ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ.విజయ్ కుమార్,న్యాయవాదులు, కోర్టుసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్న బిజెపి

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:**మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ రాజ్య వ్యవస్థను ఆయుధంగా వాడుకుంటున్న బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ విమర్శించారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం వద్ద జాతీయ పతాకాన్ని దేగా ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేగా ప్రభాకర్ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు కూడు గుడ్డ, కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్రంలో దేశం ఆర్థికంగా కుంటుబడిందని, నిరుద్యోగం తీవ్ర స్థాయిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి, సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యులు మావూరి విజయ, బళ్ళ కనక దుర్గారావు, ఎంఎ హకీమ్, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, కొల్లూరి సుధారాణి, బుగ్గల ప్రభాకర్, నాగం అచ్చుత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొలిమే బాల యేసు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని,ఏఐటీయూసీ ఏలూరు అధ్యక్షులు కే కృష్ణమాచార్యులు, బేతా శంకర్, ఉప్పులూరి లక్ష్మి, భవాని, సాయన బాలు, యర్రా వెంకటేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, మెకానికల్ యూనియన్ ఉపాధ్యక్షులు బిలాల్, కోశాధికారి కాటూరి శ్రీధర్, కమిటీ సభ్యులు గ్రంధి కిషోర్, ఉప్పులూరి కేశవ,కొండేటివిక్రమ్, మరకాల సందీప్, పాలకొండ శ్యాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో తీవ్ర నిరాశలో సీఎం జగన్

**ఏలూరు టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి**



**ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో దగాకోరు వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి పేర్కొన్నారు. వైసిపి ఓటమి ఖాయమని తెలిపోవడంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న సీఎం జగన్మోహన్ రెడ్డి బేలతనంతో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతో పాటూ వారి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా టిడిపి ఇన్‌ఛార్జ్ బడేటి చంటి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర గురువారం ఏలూరు 28వ డివిజన్ బీడీ కాలనీలో కొనసాగింది. ఈ సందర్భంగా బడేటి చంటికి ప్రజలు అపూర్వరీతిలో స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళ్ళిన ఆయన వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన అన్యాయాలను వివరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి– జనసేన కూటమి అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ టిడిపి – జనసేన కూటమి అధికారంలోకి రాగానే ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, పిల్లల చదువు కోసం తల్లికి వందనం పథకంలో ప్రతి బిడ్డకి 15వేలు, ఆడబిడ్డ నిధి కింద 15 వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే అన్నదాత పథకంలో రైతుకు ఏడాదికి 20వేల రూపాయల సాయం అందించనున్నట్లు చెప్పారు. ఇచ్చేది గోరంత దోచుకునేది కొండంత అన్న చందంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఆయన ఎద్దేవా చేశారు. గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి రాష్ట్రాన్ని అడ్డాగా మార్చివేశారని ఆరోపించారు. సీఎం జగన్ ఎన్నికల ముందు తన మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టి వారిని దగా చేశారని విమర్శించారు. జగన్ పెత్తందారీ పోకడలు నచ్చక ఆ పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు బయటకు వెళ్ళిపోతున్నారని పేర్కొన్నారు. తన అహంకారంతో ప్రతిఒక్కరినీ దూరం చేసుకుంటున్న నియంత జగన్ ఆ నెపాన్ని ఇతరులపై నెట్టి ప్రజల సానుభూతి పొందాలని ప్రయత్నిస్తున్నారని, అయితే ఆయన మోసాలకు మరోసారి ప్రజలు మోసపోరన్న వాస్తవాన్ని గుర్తించాలని హితవుపలికారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో శంకుస్థాపనల హడావిడి తప్ప అభివృద్ధి మచ్చుకైనా కనిపించడం లేదని పేర్కొన్నారు. నాలుగున్నర సంవత్సరాలు ఊరికే కూర్చున్న ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు రోడ్లు, డ్రైన్లు అంటూ శంకుస్థాపనలు చేసి హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి నాగ రాజు,డివిజన్ ఇంచార్జ్ తంగిరాల అరుణ సురేష్, ,మనోహర్, కలవలపూడి చంద్రశేఖర్, వీరభక్తుల రామారావు,మచ్చా ఉమా,నక్క అప్పారావు, కృష్ణ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవకుడిగా జూనియర్ అసిస్టెంట్

**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ నరసింహారావు గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించినందుకు మరియు గోదావరి వరదల సమయంలో అధికారులకు అండదండగా ఉండి సేవలు అందించినందుకు గాను జిల్లా అధికారులు జూనియర్ అసిస్టెంట్ నరసింహ రావును ఉత్తమ సేవకుడిగా గుర్తించారు అందుకు శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారికీ ఉత్తమ సేవకుడి ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి చేతుల మీదుగా అందజేశారు ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలియజేశారు

## దాహం తీర్చిన దాతకు ఘనస్వాగతం

**– ఎమ్ నాగరాజు,సర్పంచ్**
**స్వంత నిధులతో అర్.ఓ ప్లాంట్ ఏర్పాటు**
**కొల్లేటి ప్రజల బాధలకు స్పందించిన మాజీ మంత్రి**



**మండవల్లి,మేజర్‌న్యూస్ :–** మండవల్లి మండలంలోని పెనుమాకలంక గ్రామ ప్రజల మంచినీటి సమస్య లను పరిష్కరించడానికి మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ రావు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే మండవల్లి మండలం పెనుమాకలంక గ్రామంలో ప్రజలు కొల్లేటికు దగ్గరగా ఉన్నా సరే చుక్క త్రాగునీటి లేక మంచినీళ్ల కోసం అలమటిస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు చూసి మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు ఆర్ఓ ప్లాంట్ కట్టుకోవడానికి 15 లక్షల రూపాయలు తన సొంత నిధులను విరాళంగా ఇచ్చి ఉన్నారు. ఈ విషయమై పెనుమాకలంక గ్రామ సర్పంచ్ ఎం నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి చెరువు ఉన్నప్పటికీ మంచినీరు రాక కొల్లేరులో నీరు నింపుకోవాల్సి వస్తుందని, ఆ నీరు కుటుంబ అవసరాలకు వాడుకోవడం జరుగుతుందని, కానీ త్రాగడానికి మాత్రం చుక్క లేదని, తాగునీటి అవసరాల కోసం 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కైకలూరు నుండి మోటార్ సైకిల్ ఆటోల మీద తెచ్చుకోవడం జరుగుతుందని, ఒంటరిగా ఉంటున్న ముసలి వాళ్లకు త్రాగునీరు అందని ద్రాక్షగా మారిందని తెలిపారు. పెనుమాకలంక గ్రామ ప్రజల యొక్క మంచినీటి సమస్యలు మాజీ మంత్రి అయిన డాక్టర్ కామినేని దృష్టికి తీసుకొని వెళ్ళగా ఆయన సహృదయంతో స్పందించారు.మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు 15 లక్షల నిధులతో ఆర్వో ఫిల్టర్ ఏర్పాటు చేశారని గ్రామ ఖర్చులు మూడు లక్షలతో షెడ్డు ఏర్పాటు చేసుకున్నామని తెలియజేశారు. ది 27/01/2024 వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు చేతుల మీదగా ప్రారంభిస్తున్నట్లు తెలియపరిచారు.

## బలహీన వర్గాల బతుకులు మార్చిన అంబేద్కర్

**ఎమ్మెల్యే డిఎన్ఆర్ ,సర్పంచ్ మేరీ నవరత్నకుమారి**



**కైకలూరు, మేజర్ న్యూస్ :** గ్రామ సర్పంచ్ మేరీ నవరత్నకుమారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ లో 75వ. గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేసే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, ఆయన బడుగు బలహీన వర్గాలకు..నవ రత్నాలు పథకాలు ద్వారాఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ నెల 19 వ తేదీన ప్రపంచం లోనే ఎత్తయిన 125. అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాజధాని నడిబొడ్డున కోట్లాది రూపాయలతొ నిర్మించిన ఘనత జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచి మేరీ నవ రత్న కుమారి మాట్లాడుతూ భారత దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన అంబేత్కర్ గొప్ప వ్యక్తని ఆమె పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల బ్రతుకులు మార్చిన మహనీయుడన్నారు. కైకలూరు నడిబొడ్డున 2004 వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించారు. ఆ తరువాత వచ్చిన నాయకులు ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో కార్యాచరణ ముందుకి వెళ్లలేదు .. తిరిగి రాజశేఖర్ రెడ్డి తనయుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అడుగులు ముందుకు పడినవి.. కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు చొరవతో అంబేద్కర్ భవన నిర్మాణానికి శరవేగంగా శంకుస్థాపన చేసి భవన నిర్మాణ భాధ్యత తీసుకున్నారు. త్వరితగతిన నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు కూరెళ్ల బేబీ, ప్రధానోపాధ్యాయుడు దానం ప్రసాద్, ఉపాధ్యాయులు, సచివాల యం సిబ్బంది, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, రవి ,శంకర్, కళావతి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామల రావు, వెలుగు కళ్యాణి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.